

నేడు యథావిధిగా 'ప్రజాసమస్యల పరిష్కార వేదిక'

ప్రజాశక్తి-రాయచోటి

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో యథావిధిగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

-మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు రాష్ట్ర రవాణా యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి. పిలుపునిచ్చారు. పట్టణంలోని డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమా న్ని చేపట్టింద న్నారు. ఇప్పటికే పోలియో దాదాపు నిర్మూలింపబడినప్పటికీ, ముందు జాగ్రత్తగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తోందని తెలిపారు. జిల్లాలో 5 సంవత్సరాల లోపు చిన్నారులు సుమారు 1,78,150 మందికి పోలియో చుక్కలను వేసేందుకు 1615 పోలియో కేంద్రాలను, 3230 బృందాలను ఏర్పాటు చేశారన్నారు. జిల్లాలోని 788 హైరిస్క్ ప్రాంతాల్లో ఐదేళ్ల లోపు వయసున్న చిన్నారు లందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారి భవిష్యత్తును సురక్షి తం చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. 54 మొబైల్ బృందాలు ఇందుకో సం పనిచేస్తున్నాయన్నారు. ఒక్క చిన్నారి కూడా ఈ చుక్కల కార్యక్రమానికి దూరం కాకూడదని, క్షేత్ర స్థాయిలో అధికారులు,ఆరోగ్య కార్యకర్త లు సమన్వయంతో పనిచేసి వంద లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ నెల 22, 23 వ తేదీలలో రెండు రోజుల పాటు ఆరోగ్య కార్య కర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలను వేస్తారని, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను వేసే బాధ్యత వైద్య సిబ్బందితో పాటు వారి చిన్నారులకు పోలియోచుక్కలను వేయిం చుకోవడం తల్లిదండ్రులు తమ బాధ్య తగా భావించాలన్నారు.

ప్రభుత్వ విద్య బలోపేతం :మంత్రి

ప్రభుత్వ విద్యావ్యవస్థను కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో

చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

బలోపేతం చేయాలనే కృత నిశ్చ యంతో పనిచేస్తుందని, ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా కష్టపడి బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని డైట్ కళాశాలలో ఎన్‌టిఎ జిల్లా అధ్యక్షులు పి.వెంకటరమణ అధ్యక్షతన జరిగిన నోబెల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వినూత్న కార్యక్రమాల ద్వారా విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి విశేషంగా కృషి చేస్తున్నారని, చెప్పారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. బడ్జెట్‌లో అధిక శాతం నిధులను కూడా కేటాయించి విద్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టితో పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

కడప, రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులుగా

భూపేష్, 'సుగవాసి'

ప్రధాన కార్యదర్శులుగా వైఎస్ జబీవుల్లా, పఠాన్‌ఖాదర్‌ఖాన్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎట్టకేలకు టిడిపి కడప, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుల నియామక వ్యవహారం కొలిక్కి వచ్చింది. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదివారం కడప పార్లమెంట్ అధ్యక్షునిగా చదిపిరాళ్ల భూపేష్‌సుబ్బరామిరెడ్డిని, ప్రధాన కార్యదర్శిగా వైఎస్ జబీవుల్లాను నియమించారు. అన్నమయ్య జిల్లా రాజంపేట పార్ల మెంట్ అధ్యక్షునిగా సుగవాసి ప్రసాద్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా పఠాన్ ఖాదర్‌ఖాన్‌లను నియమించారు. 2026 సంవత్సరంలో రాష్ట్రంలోమున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, జడ్‌పిటిసిలు, పంచాయతీ వంటి స్థానిక సంస్థల ఎన్నికలు తరుముకొస్తున్న నేపథ్యంలో టిడిపి సంస్థాగత పార్టీ పదవుల భర్తీని చేపట్టింది. ఇందులోభాగంగా పంచాయతీ, మండల, నియోజకవర్గ కార్యవర్గాలను నియమించింది. అనంతరం పార్లమెంట్ల వారీ అధ్యక్ష నియామకాలకు శ్రీకారం చుట్టింది. ఇందులోభాగంగా కడప,

భూపేష్‌రెడ్డి

సుగవాసి ప్రసాద్‌బాబు

అన్నమయ్య జిల్లాల పార్లమెంట్ అధ్యక్ష నియామక అంశంపై దృష్టి సారించింది. ఈమేరకు త్రిసభ్య కమిటీతో అన్వేషణ చేపట్టింది. దీంతోపాటు ఐవిఆర్‌ఎస్ సర్వే ఆధా రంగా అధ్యక్ష అభ్యర్థుల నియామ కాలకు సంబంధించిన సీనియర్ కార్యకర్తల అభిప్రాయాలను సైతం క్రోడీకరించింది. కడప పార్లమెం ట్ అధ్యక్ష ఎన్నికల బరిలో పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెం ట్ అధ్యక్షులైన ఆర్.శ్రీనివాసులరెడ్డి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో కడ ప పార్లమెంట్ బరిలో నిలిచిన జమ్మలమడుగుకు చెందిన చదిపిరా ళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్ష స్థానా నికి సుగవాసి ప్రసాద్‌బాబు, విశ్వనాథనాయుడు, ముస్తాక్‌హుసేన్, మద నపల్లి ప్రాంతానికి చెందిన ఓ నాయకుని మధ్య వేర్వేరు త్రిసభ్య కమి టీలు అన్వేషించడం తెలిసిందే. అనంతరం ఐవిఆర్‌ఎస్ సర్వేల ద్వా రా అధ్యక్ష అభ్యర్థులను అన్వేషించింది. ఐవిఆర్‌ఎస్ సర్వే నిర్వహిం చిన రెండు నెలల అనంతరం పార్లమెంట్ అధ్యక్ష అభ్యర్థుల పేర్లను ప్రకటించడం గమనార్హం.

ఉపాధ్యాయులకు పనిభారం తగ్గించాలి

- యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో నాయకులు

ప్రజాశక్తి-పీలేరు

ఉపాధ్యాయులపై పెడుతున్న అదనపు పని భారాన్ని తగ్గించి విద్యార్థుల చదువు పై ఏకాగ్రత పెట్టేలా ప్రభుత్వం సహకరించాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని తిరుపతి మార్గంలో ఉన్న ఎస్‌వి ఎస్ఎస్ కల్యాణ మండపంలో ఆదివారం యుటిఎఫ్ 4వ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జెండా ఆవిష్కరణతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయ రంగానికి ఇచ్చిన హామీలకు భిన్నంగా అనేక నిర్ణేతర కార్యక్రమాలను ఉపాధ్యాయులపై రుద్దడం కారణంగా పిల్లల చదువుపై తగినంత ఏకాగ్రత చూపలేకపోతున్నామని పేర్కొన్నారు. ఫలితంగా ఈ ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ పాఠశాల నుంచి 15 లక్షల మంది విద్యార్థులు ఇతర ప్రైవేట్ పాఠశాలలకు వలస వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు క్రమంగా తగ్గుతుండడంతో ఉపాధ్యాయుల పోస్టులు కూడా తగ్గి, రాష్ట్రంలో 5 వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులను ఈ అదనపు బాధ్యతల నుంచి విముక్తి కలిగించాలని డిమాండ్ చేశారు. ఇతర శాఖలకు చెందిన వారిని ప్రభుత్వ పాఠశాలల్లో మానిటింగ్ చేయించడం తమకది అవమాన భారంగా ఉందన్నారు. ఇంతవరకు 12వ పిఆర్‌సి కమిటీ వేయకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక డిఎ, ఆదర్శ పాఠశాల ఏర్పాటు తప్ప మిగతా సమస్యలు పరిష్కరించలేదన్నారు. ఆర్థిక బకాయిలు రూ.30 వేల కోట్లకు పైగా చేరుకున్నాయని, కనీసం 2026 జనవరిలోనైనా తమ కోసం కొంత బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అన్ని అర్హతలతోనే ఉపాధ్యాయులలో వృత్తిలోకి వచ్చిన వారిని మళ్లీ టెట్ వ్రాయమనడం విచిత్రంగా ఉందన్నారు. దీనిని పూర్తిగా రద్దు చేయడానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జయచంద్రారెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి జాబీర్, సహ అధ్యక్షులు శివారెడ్డి, జిల్లా కార్యదర్శి అక్రం బాష, చంద్రశేఖర్, విశ్వనాథ రెడ్డి, సుధాకర్, డివైఇఒ లోకేశ్వర్ రెడ్డి, ఎంఇఒ రెడ్డిబాష, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కెఎస్ఎస్ ప్రసాద్

ట్రెక్కింగ్ చేసిన ఎన్‌సిసి విద్యార్థులు

హార్సిలీహిల్స్‌లో 'మిట్స్'ఎన్‌సిసి కేడెట్స్ ట్రెక్కింగ్

ప్రజాశక్తి-మదనపల్లె

మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ ఎన్‌సిసి కేడెట్స్ స్థానిక హార్సిలీ హిల్స్ నందు ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూనివర్సిటీకి చెందిన ఎన్‌సిసి క్యాడెట్స్ ఉదయం హార్సిలీ హిల్స్‌ను అధిరోహించారని లెఫ్టినెంట్ ఎన్. నవీన్ కుమార్ తెలిపారు. దేశ రక్షణకు అత్యవసర సమయాల్లో సేవలందించేలా క్యాడెట్స్ శారీరకంగా, మానసికంగా సిద్ధంగా ఉండేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ ట్రెక్కింగ్ కార్యక్రమంలో యూనివర్సిటీకి చెందిన సుమారు వందమంది ఎన్‌సిసి కేడెట్స్ ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులకు రోప్ హ్యాండ్లింగ్, హిల్ క్లైంబింగ్ వంటి అంశాలపై ప్రాయోగిక శిక్షణను అందించామని, ఉదయం 7గంటలకు ప్రారంభమైన కార్యక్రమం 11 గంటలకు ముగిసిందని తెలిపారు. హార్సిలీ హిల్స్ వద్ద క్యాడెట్స్‌కు బి సర్టిఫికేట్, సి సర్టిఫికేట్లపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్ర మంలో ఎన్‌సీసీ సుబేదార్ మేజర్ సంజుఖడా, పర్మనెంట్ ఇన్‌స్ట్రక్టర్ హవల్దార్ డి.ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

'పది'లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం కావాలి

ప్రజాశక్తి-పీలేరు : 2025-26 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పెట్టుకోవాలని జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి నాగేంద్రరాజు తెలిపారు. ఆదివారం ఆయన పీలేరు పట్టణం, కోటపల్లి బిసి వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం హాస్టల్లోని రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కావాల్సిన విద్యోపకరణాలు విద్యార్థులకు అందజేశామని, ఈ మేరకు వసతి గ ృహ అధికారులు కృషి చేయాలని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 45 బిసి వసతి గృహాలు ఉండగా 10వ తరగతిలో 450 మంది విద్యార్థులున్నారని తెలిపారు. ఈ సంవత్సరం వంద శాతం ఉత్తీర్ణత తమందరి లక్ష్యమని, ఈ మేరకు కార్యచరణలతో విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో పీలేరు బిసిసంక్షేమ సహాయ అధికారి రవీంద్రరాజు, వార్డెన్ మునిస్వామినాయక్, జూనియర్ అసిస్టెంట్ రాచూరి కిరణ్ పాల్గొన్నారు.

ఐటిఐ ప్రిన్సిపల్‌గా నారాయణ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-పీలేరు

బాధ్యతలు స్వీకరిస్తున్న నారాయణ

పీలేరు ప్రభుత్వ ఐటిఐ నూతన ప్రిన్సిపల్‌గా పి.నారాయణ బాధ్యతలు స్వీకరించారు. ప్రసు _తం నెల్లూరు ప్రభుత్వ ఐటిఐ (బాలురు)లో విధులు నిర్వహిస్తున్న ఆయన ఉద్యోగోన్నతిపై పీలేరు ప్రభుత్వ ఐటిఐకి బదిలీపై వచ్చారు. ఇంతకాలం ఇక్కడ ప్రిన్సిపల్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహి స్తున్న కె.బాలమురళీ ప్రసాద్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐటిఐ అధ్యాపకులు, సిబ్బంది నూతన ప్రిన్సిపల్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఐటిఐ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక శిక్షణ అందించడం తన ప్రధాన కర్తవ్యమని అన్నారు. విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాభివ ృద్ధిపై ప్రత్యేక ద ృష్టి సారిస్తామని అన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి, ఐటిఐ ప్రతిష్టను పెంపొందించేందుకు అధ్యాపకులు, సిబ్బంది సమష్టి కృషి అవసరమని చెప్పారు. కార్యక్రమంలో ఐటిఐ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని నూతన ప్రిన్సిపల్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ముగిసిన రెండు రోజుల శిక్షణ

ప్రజాశక్తి - కడప అర్బన్ : కడప టీవీ టెక్నీషియన్ యూనియన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ఆదివారం ముగిసింది. నగరంలోని వైఎస్ఆర్ ఆడిటోరియంలో అడ్వాన్స్ ఎల్ఇడి, క్యూ ఎల్ఇడి, ఓఎల్ఇడి ప్యానల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మాస్టర్ కోటేశ్వరరావు, ట్రైనర్ ఇక్బాల్ మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీతో టీవీలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. రోజురోజుకూ మారుతున్న టెక్నాలజీ వల్ల టీవీ మెకానిక్స్ అప్డేట్ కావడం కొంచెం కష్టతరంగా ఉందని తెలిపారు. గతంలో టివిలో రిపేరు వస్తే ఒకటో రెండో పరికరాలు మార్చే వారమని, ఇప్పుడు ఏకంగా బోర్డు మార్చాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. శిక్షణను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. కార్యక్రమంలో కడప టీవీ టెక్నీషియన్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బహుద్దీన్, నగర అధ్యక్షులు అబ్దుల్ సలీం, సభ్యులు సుబ్బారావు, మురళి,నాగేశ్వరరావు రెడ్డి, సుబ్రమణ్యం, సయ్యద్ బాషా, మునీధర్, షఫీ, రవి, నాలుగు రాష్ట్రాల నుంచి టెక్నీషియన్లు హాజరయ్యారు.

ఉద్యమంలో ఎస్‌టిల పాత్ర అభినందనీయం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె జిల్లా ఉద్యమంలో ఎస్‌టిల పాత్ర అభినందనీయమని, మదనపల్లె జిల్లా సాధన సమితి కన్వీనర్ పిటిఎం శివప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో ఎస్‌టి ఉద్యోగులు, ఎస్‌టి సంఘాలు సంయుక్తంగా జిల్లా ఉద్యమ నేతల సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె జిల్లాను రాజకీయ అజెండాగా మార్చడంలో జిల్లా సాధన సమితి విజయవంతం కాగా, జిల్లా ఏర్పాటుకు సంబందించిన రాజకీయ ప్రక్రియ పూర్తికావడానికి మదనపల్లె, పీలేరు ఎమ్మెల్యేలు షాజహాన్ బాషా, కిషోర్ కుమార్ రెడ్డి కృషి చేశారన్నారు. గిరిజన ప్రతినిధిగా కోనేటి దివాకర్ మదనపల్లె జిల్లా సాధన ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఆయనను సన్మానించేందుకు గిరిజన ఉద్యోగులు, గిరిజన సంఘాలు సంయుక్తంగా ముందుకు రావడం హర్షనీయమన్నారు. దివాకర్ మాట్లాడుతూ జిల్లా సాధన ఉద్యమంలో తనకు క్రియాశీలక బాధ్యతలు అప్పగించిన శివప్రసాద్ కు కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల ప్రతినిధులు ఆనందరావు, శివకుమార్, శ్రీరాములు, శివశంకర్ నాయక్, చలపతి, కోనేటి శివకుమార్, రామాంజులు, ప్రభాకర్, ఉషారాణి, సావిత్రీ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలు సాగు చేస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్య మవుతుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకట మోహన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో ఎపిసిఎన్ఎఫ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఎఫ్ఎంటి, ఐసిఆర్‌పిలకు ఐదురోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం జరుగుతుంతోందన్నారు.శిక్షణలో ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతంగా అమలు చేయడమే లక్ష్యంగా శిక్షణను నిర్వహి స్తున్నామన్నారు. శిక్షణ పొందుతున్న ఎఫ్ఎంటి, ఐసిఆర్‌పి ప్రకృతి వ్యవసాయ సూత్రాలను గ్రామాల్లో రైతులకు సమర్థవంతంగా చేరవేయాలన్నారు. రసాయన రహిత పంటల సాగు ద్వారా భూసారాన్ని కాపాడడం, సాగు వేయాలని తగ్గించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం సాధ్యమవుతుంద న్నారు. ప్రకృతి వ్యవసాయం రైతుల ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుంద న్నారు. కార్య క్రమంలో ఎన్ఎన్ఎఫ్ఎ చిరంజీవి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు జిల్లా కేంద్రం కోసం బంద్

ప్రజాశక్తి-రాజంపేట

రాజంపేట జిల్లా కేంద్రం కోసం జెఎసి చేస్తున్న నిరసనలో భాగంగా 23న బంద్ నిర్వహిస్తున్నట్టు జెఎసి సభ్యులు ప్రకటించారు. రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం జరుగుతున్న ఈ బంద్‌లో కళాశాలలు, పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సం యుక్తంగా జిల్లా సాధన కోసం పాటుపడాలని, సహకరించాలని కోరారు. ఈ మేరకు ఆదివారం దీక్షా శిబిరం వద్ద నగర వ్యాప్తంగా బ్యానర్లను ప్రదర్శించారు. రాజంపేట జిల్లా కేంద్రంగా చేయాలని సిఎం చంద్రబాబు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, విద్యా శాఖ మంత్రి లోకేష్ నాయుడుకు తమ వాణి వినిపించాలని, జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల రైల్వేకోడూరు, రాజంపేట, రాయచోటి తదితర నియోజకవర్గాలకు, గ్రామాల వారికి రాజంపేట కేంద్ర బిందువుగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న సంఘం జిల్లా అధ్యక్షులు రాజగోపాల్‌రెడ్డి

ఆర్థిక బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-పీలేరు

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని పెన్షనర్ల సంఘం నాయకులు తెలిపారు. పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం పీలేరులోని ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో సంఘ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలైన గ్రాట్యుటీ, ఆర్జిత సెలవులను నగదుగా మార్చి ఆర్థిక చెల్లింపులు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు పిఆర్‌సి, డిఎలు మంజూరు చేయకుండా తీసుకొచ్చిన ఉత్తర్వులు చాలా కఠినమైనవని, రాజ్యాంగం తమకు ప్రసాదించిన ఆర్థిక సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అని, ఇది రాజ్యాంగాన్ని అవమానిం చడమేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కరువు భత్యం మంజూరు చేయడం అధికారంలో ఉండే ప్రతి ప్రభుత్వం చేసే పనే అని, అందుకు భిన్నంగా ప్రస్తుత ప్రభుత్వం తమకున్న అన్ని సౌకర్యాలను తుంగలోకి తొక్కి పెన్షనర్లకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడాన్ని వారు తీవ్ర మైన చర్యగా ఖండించారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి ఆర్థిక బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. పెన్షనర్ల సంఘం గౌరవాధ్యక్షులుగా నరసింహారెడ్డి, అధ్య క్షులు వి.చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్.రామచంద్ర, కోశాధికారిగా కృష్ణయ్య, సభ్యులు వెంకట య్యను కార్యవర్గం తీర్మానం చేసింది. కార్యక్రమంలో సుమారు 130 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా యుటిఎఫ్ మండలశాఖ ఎన్నిక

ప్రజాశక్తి-రాజంపేట : ఆదివారం జడ్‌పి ఉన్నత పాఠశాలలో జరిగిన ఎపి యుటిఎఫ్ రాజంపేట మండల సర్వసభ్య సమావేశంలో నూతనంగా మండల శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.హరి ప్రసాద్ తెలిపారు. రాజంపేట మండలశాఖ గౌరవాధ్యక్షులుగా పి.సాంబశివరావు, అధ్యక్షుడు జి.నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి కే.శివయ్య, ఉపాధ్యక్షులు ఎస్.వినోద్ కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలు తులశమ్మ, కోశాధి కారి శివకుమార్, జిల్లాకౌన్సిలర్లు ఎం.నాగేశ్వరగౌడ్, డి.చెంగల్‌రాజు, పి.వెంక టసుబ్బయ్య, రమణ మూర్తి, కె.రామచంద్ర, కే.నరసయ్య, డి.ఈశ్వరరాజు, పి.రవి చంద్రప్రసాద్, పి.కవిత, పి.మంజుల వాణి, మండల కార్యదర్శులుగా ఏ.విశ్వనాథ రెడ్డి, వి.చంద్రారెడ్డి, యు.వెంకట సుబ్బయ్య, ఇ.వెంకట రమణ, ఏ.వీర శ్యామల, ఎం.లక్ష్మీ ప్రసన్న, జి.భాగ్య లక్ష్మి, మండల ఆడిట్ కమిటీ కన్వీన ర్‌గా ఎం.రమణయ్యను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు హరిప్రసాద్ తెలిపారు.

జిల్లా కేంద్రం సాధనే అంతిమ లక్ష్యం

ప్రజాశక్తి-రాజంపేట : జిల్లా కేంద్రం సాధనే అంతిమ లక్ష్యమని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలని కోరుతూ జెఎసి, కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షలో రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజు ఆదేశాల మేరకు ఆదివారం పెద్ద కారంపల్లి పంచాయతీ ప్రజలు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షలో టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి మంద శ్రీనివాసులు మాట్లాడుతూ గత వైసిపి విధ్వంసపాలనలో అన్ని అర్హతలు ఉన్నటువంటి రాజంపేటను విస్మరించి వైసిపి నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం రాయచోటికి తరలిం చడం జరిగిందన్నారు. వైసిపి నేతలు రాజంపేట ప్రజలకు తీరని ద్రోహం చేశారని, కూటమి ప్రభుత్వం రాజంపేట అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.

మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు

జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖాధికారి షేక్ ఇదాయతుల్లా

ప్రజాశక్తి - రాయచోటి

ముఖా ముఖి..

జిల్లాలోని మైనార్టీలందరికీ అందుబాటులో ఉండి, మైనారిటీ సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి షేక్. హిదయతుల్లా పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో మైనార్టీల స్కీములు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి ప్రభుత్వ పథకాలను మైనార్టీలకు ఎలా అందించాలో ప్రజాశక్తికి ఇచ్చిన ముఖా ముఖిలో ఆయన వివరించారు.

జిల్లాలో మైనారిటీలకు అందజేస్తున్న స్కీములు వివరాలు తెలపండి?

జిల్లాలో మైనార్టీలకు పోస్ట్,ప్రీ-మాట్రిక్ హాస్టల్స్ నిర్వహణ, పోస్ట్ మ్యాట్రిక్ స్కాలర్షిప్స్, మౌజన్లు, ఇమాములు, పాస్టర్లకు హనరేరియం, పిఎంజె కె (ప్రధానమంత్రి జనవికాస్ కార్యక్రమం) కింద మల్టీ సెక్టోరల్ అభివృద్ధి పనులు, ఉర్దూ అకాడమీ ద్వారా కంప్యూటర్ ట్రైనింగ్ ప్రోగ్రాములు, ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాల నిర్మాణం మరమ్మతులు, అల్పసంఖ్యాక వర్గాల ప్రార్థనా స్థలాలనిర్మాణం, మరమ్మతులు (చర్చిలు, మస్జిదులు) సిడిఇఎమ్ ద్వారా మైనారిటీ విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం శిక్షణలు జిల్లాలో మైనార్టీలకు అందిస్తున్నాం.

జిల్లాలో మైనారిటీ హాస్టల్ వివరాలు తెలపండి?

జిల్లా వ్యాప్తంగా మొత్తం మూడు హాస్టళ్లున్నాయి. పోస్ట్ మ్యాట్రిక్ హాస్టల్- బాలురు, బాలికలు-రాజంపేట, ప్రీ మ్యాట్రిక్ హాస్టల్- బాయ్స్ - మదనపల్లె, ఈ హాస్టల్లో ప్రస్తుతం అద్దె భవనాలలో ఉన్నాయి. శాశ్వత భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం.

మైనారిటీ విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు?

అర్‌టిఎఫ్(ట్యూషన్ ఫీజు)రూ.3.09 కోట్ల మేర విద్యార్థులకు విడుదల అయ్యాయి. హాస్టల్ వసతి (బాలురు, బాలికలు) ఉర్దూ అకాడమీ ద్వారా లైబ్రరీ, కంప్యూటర్ శిక్షణ కల్పిస్తున్నాం.సీడీఈఎమ్ ద్వారా మైనారిటీ విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం శిక్షణలు అందిస్తున్నాం.

మైనారిటీలకు రుణాలు ఏమైనా ఇస్తున్నారు?

జిల్లాలో మైనారిటీ కార్పొరేషన్ ద్వారా మైనారిటీ యువతకు 50 శాతం వరకు సబ్సిడీతో రుణాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. అర్హతలు 21-55 సంవత్సరాల వయసు, ఆదాయం గ్రామీణ ప్రాంతం రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతం రూ.2 లక్షలలోపు ఉండాలి. దరఖాస్తులు కోసం https://apobmms. apcfss.in - యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

కమ్యూనిటీ సంక్షేమపథకాలు వివరాలు?

ఇమాములు, మౌజంలకు గౌరవవేతనం ఈ పథకం కింద రాష్ట్రంలోని ఆదాయలేని మసీదులకు ప్రతి నెలా ఇమామ్లకు రూ.10 వేలు, మౌజన్లకు, రూ. 5 వేలు గౌరవ వేతనం అందజేస్తున్నాం. జిల్లాలోని 263 గుర్తింపు పొందిన మసీదుల్లో మౌజన్లు, ఇమామ్లు గౌరవవేతనం పొందుతున్నారు .పాస్టర్లులకు గౌరవవేతనం ఈ పథకం కింద ఆదాయ లేని చర్చ్ కు ప్రతి నెలా రూ.5 వేలు పాస్టర్లులకు గౌరవ వేతనం అందస్తున్నాం. అన్నమయ్య జిల్లాలో మొత్తం 99 పాస్టర్లు ఈ పాస్టర్లు గౌరవ వేతనం పొందుతున్నారు.

కేంద్రం ప్రభుత్వం ఎలాంటి స్కీములు మంజూరు చేస్తుంది?

ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యకారం, జూనియర్ కాలేజీ, బాలురు హాస్టల్, బాలికలు హాస్టల్ నిర్మాణాలు పూర్తయ్యాయి. పోస్టులు, recurring/ non-recurring లో చూస్తున్నాం.పిఎంజెవికె కింద సాంప్రదాయ సామాజిక మౌలిక వసతుల పనులు సంతృప్తి స్థాయికి చేరుకున్నందున, క్రీడలు, సౌర శక్తి, పారిశుధ్యం, త్రాగునీరు, ఆరోగ్యం వంటి కొత్త రంగాలపై దృష్టి సారిస్తున్నాం.

యూమీడ్ పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తులడేటా అప్ డేషన్ స్థితి ఏమిటి?

జిల్లాలోని వక్ఫ్ సంస్థలు, వక్ఫ్ ఆస్తుల వివరాలను యూమీడ్ పోర్టల్‌లో సంస్థల వారీగా, సర్వే వారీగా పూర్తిగా అప్ డేట్ చేశాం.

జిల్లా యూమీడ్ పోర్టల్ డేటా అప్ డేషన్ వివరాలు తెలపండి ?

జిల్లాకు సంబంధించి అన్ని నోటిఫై చేసిన వక్ఫ్ సంస్థల డేటాను వంద శాతం యూమీడ్ పోర్టల్‌లో అప్ డేట్ చేశాం. మొత్తం 127 వక్ఫ్ సంస్థల వివరాలు నమోదు చేశారు.. వీటిలో మొదటి సర్వేలో 123 సంస్థలు, ముత్తహాబ్ కేటగిరీలో 4 సంస్థలు ఉండగా, మొత్తం విస్తీర్ణం 5879.56 యూమీడ్ పోర్టల్‌లో నమోదు చేశారు. వక్ఫ్ సంస్థలు తమకు సంబంధించిన వక్ఫ్ భూముల పూర్తి వివరాలు, సంబంధిత ఆధార పత్రాలను సమర్పించి, వచ్చే ఏడాది జూన్ 6 గడువు లోపు యూమీడ్ పోర్టల్‌లో తప్పనిసరిగా అప్ లోడ్ చేయాలని మేనేజింగ్ అధికారి సూచించారు.

మైనారిటీశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న షాదీఖానాలు ఎన్ని? వాటి వివరాలు తెలపండి?

జిల్లాలో 10 ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాలున్నాయి.మదనపల్లె లో నిర్మాణంలో ఉన్న షాది మహల్ కోసం రూ. 70 లక్షల ప్రతిపాదనలు పంపాం.

సిబ్బంది కొరత ఏమైనా ఉందా?

కొత్త జిల్లాల ఏర్పాటు అయిన తర్వాత జిల్లాకు ఇంకా పోస్టులు మంజూరు చేయలేదు.పూర్వపు జిల్లా సిబ్బంది బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లాకు సిబ్బంది మంజూరు అవసరం ఉంది.

మైనార్టీలకు సలహాలు సూచనలు ఏమైనా ఇవ్వాలనుకుంటున్నారా?

మైనార్టీ విద్యార్థులు విద్యను ప్రాధాన్యంగా తీసుకోవాలి. ఉపాధి, నైపుణ్యాభివ ృద్ధి పట్ల ఆసక్తి చూపాలి .ప్రభుత్వ స్కీములను పూర్తిగా వినియోగించుకోవాలి. మైనారిటీ కమ్యూనిటీలకు సంబంధించి అభ్యర్థనలు, ఫిర్యాదులు కోసం జిల్లా మైనార్టీ శాఖను సంప్రదించవచ్చును.

నిరసన దీక్షకు సంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీధర్, ముక్కా

జిల్లా సాధనకు హోరెత్తిన నిరసనలు

-సంఘీభావం తెలిపిన ముక్కా అరవ శ్రీధర్

ప్రజాశక్తి - రైల్వేకోడూరు

రాజంపేట జిల్లా సాధన కోసం జెఎసి ఆధ్వర్యంలో నిరసనలు హోరెత్తాయి. పట్టణంలో ర్యాలీలు, రిలే దీక్షలు, బైక్ ర్యాలీ నిర్వహించారు. టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ర్యాలీలో పాల్గొని మద్దతు తెలిపారు. రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని మరోసారి సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌ను కలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ రాజంపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ న్యాయ సమ్మతమైనదని, ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం గౌరవించాల్సిన అవసరం ఉందని నేతలు పేర్కొన్నారు. ఈ అంశంపై ఇప్పటికే వారికి లేఖ ఇచ్చినట్లు తెలిపారు. నిరసన కార్యక్రమంలో టిడిపి నాయకులు పంతగాని నరసింహప్రసాద్, టి.నాగేంద్ర, ఆటోనగర్ అసోసియేషన్, అంగన్వాడీ లు,ఎలక్ట్రీషియన్ అసోసియేషన్, సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య, ఎస్వీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ ఎన్ శ్రీనివాసులు, షిరిడి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చంగల్ రాజు, విక్టరీ హై స్కూల్ నరసింహ రెడ్డి, సిల్వర్ బెల్స్ ఎంవి కుమార్, విస్డం హై స్కూల్ డాక్టర్ ప్రదీప్, మదన్, రాయలసీమ విజ్ డమ్ హై స్కూల్ ఆదర్శ హై స్కూల్ చంగల్ రాజు, గౌరీ శంకర్ హైస్కూల్ గోపీనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

లీగల్ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా రాజశేఖర్

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అనంతంపల్లి పంచాయతీ జానకిపురం గ్రామా నికి చెందిన యువ న్యాయవాది జంబు రాజశేఖర్‌ను అన్నమయ్య జిల్లా లీగల్ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ పార్టీ గుర్తించి తనకు అప్పజెప్పిన ఈ పదవికి తగిన న్యాయం చేస్తానని, ఈ పదవితో తనకు మరింత బాధ్యత పెరిగిందని పార్టీ బలోపేతానికి కృషి చేస్తా న్నారు. తనకు ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా అవకాశం కల్పించడానికి సహక రించిన పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు అమర్నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాసులు, నాయనపల్లి అనుదీప్‌కు ధన్యవాదాలు తెలిపారు.

నారా బ్రాహ్మణి సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలను నిమ్మనపల్లిలో టిడిపి మండ లాధ్యక్షులు పుర్రా వెంకటరమణ, మాజీ జడ్‌పిటిసి వసంత మునిరత్నం, మాజీ మండలాధ్యక్షులు రాజన్న, టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి సుధాకర్, బిటిడిపి సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి అనేక సేవ కార్యక్రమాలను చేపడుతూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తు న్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రెడ్డప్ప రెడ్డి, వసంత మునిరత్నం, సుజాత, నాయకులు సుధాకరరావు, సుధాకర్, మల్లికార్జున, జగదీష్ పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకుంటున్న సుదర్శనశర్మ

సుదర్శన శర్మకు డాక్టరేట్

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

ఢిల్లీలోని సోక్రటీస్ సోషల్ రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి స్థానిక శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త బండి ఆత్మకూరు సుదర్శనశర్మ ఆదివారం గౌరవ డాక్టరేట్ అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాలలో ఆయన చేసిన సేవలను గుర్తించి ఆ సంస్థ వారు గౌరవ డాక్టరేట్ అందించారని ఆయన తెలిపారు.

ఉద్యమాలతో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె :ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను కాపాడుకునే తరుణం ఆసన్న మైందని, ఉద్యమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు నరెడ్డి సంగమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎస్టీయు కార్యాలయంలో ఆదివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, నిర్ణయాలు ప్రభుత్వ పాఠశాల విద్యారంగాన్ని బలహీన పరుస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ వ్యవస్థను ప్రోత్సహించే ఉన్నాయని విమర్శించారు. నూతన విద్యా విధానం ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి విరుద్ధమైన బోధనేతర కార్యక్రమాలను పాఠశాల విద్యలో అమలు చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ శివారెడ్డి, రీజియన్ కన్వీనర్ ప్రతాపరెడ్డి, వేంపల్లె మండల శాఖ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి బిసి గోవింద, భాస్కర్‌రెడ్డి, అశోక్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనరసింహ పాల్గొన్నారు.

ఎరుకల అభివృద్ధికి కృషి చేస్తా

ప్రజాశక్తి - చాపాడు :ఎరుకల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి చాపాడు మండలశాఖ అధ్యక్షుడు నల్లగొండ మల్లికార్జున తెలిపారు. సమితి మండలశాఖ అధ్యక్షుడిగా తనను నియమించినందుకు ఆదివారం ఆయన కడప ఎర్రముక్కపల్లె సంఘం కార్యాలయంలో ఆదివారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఏపీ రాష్ట్ర కన్వీనర్ ద్రాక్షం శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు మల్లికార్జున అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెనుగొండ పుల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తొటకు రామానుజనేయులు పాల్గొన్నారు.

అభివృద్ధి ఎవరు చేశారో ప్రజలకు తెలుసు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

అభివృద్ధి ఎవరి హయాంలో జరిగిందో ప్రజలకు తెలుసునని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. స్థానికంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంటల బీమా గడువు పెంచాలన్నారు. పూర్వంగా పనులకు రంగులు వేసి ప్రారంభించడం చంద్రబాబుకు మా మూలేనని విమర్శించారు. పులివెందులలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రూ.450 కోట్లతో వాటర్ గ్రిడ్ పనులను ప్రారంభించి, 50 శాతం వరకు పనులు పూర్తి చేశారన్నారు. మళ్లీ శంకుస్థాపన చేయాలని చంద్రబాబు చూస్తున్నారని తెలిపారు. గూగుల్ డేటా సెంటర్ నుంచి అన్నింటిలో క్రెడిట్ చోరీ కార్యక్ర మం పెట్టుకున్నారన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పూర్తి చేసిన చిత్రా వతి, పైడిపాలెం ప్రాజెక్టులకు రంగులేసి ప్రారంభించారని పేర్కొన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉచిత పంటల బీమా ఒక హక్కుగా వచ్చేదన్నారు. పంట బీమా గడువు జనవరి 15 వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు వచ్చి బీమాపై స్పష్టత ఇవ్వాలన్నారు. చంద్రబాబు అమరావతి, 0.99పైసలకే భూమలు పందేరంలో , తండ్రీ కొడుకులిద్దరూ పబ్లిసిటీలో యాక్టివిటీగా ఉన్నారన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ఆర్‌డి, డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-కలకడ

పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కడప రీజినల్ డైరెక్టర్ రామ గిడ్డయ్య, డిఎంహెచ్ఒ లక్ష్మీనరసయ్య పేర్కొన్నారు.ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కలకడ మండలం ఎర్రయ్యగారిపల్లె, కదిరాయచెరువులో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల లోపు గల పిల్లలందరూ పల్స్ పోలియో చుక్కలు వేసుకుని, అవిటితనం నుండి బయటపడడానికి ఎంతో అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.కలకడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1943 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయవలసి ఉండగా అందులో 1759 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి 90 శాతం సాధించినట్లు డాక్టర్ మల్లికార్జున తెలిపారు. అలాగే పాపి రెడ్డి గారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1146 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయవలసి ఉండగా 1115 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 97శాతం సాధించినట్లు డాక్టర్ ఇమ్మానియేల్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి రామచంద్ర రెడ్డి, డిపిఎంఒ విష్ణువర్ధన్ రెడ్డి, వైద్యాధికారులు మోహన్, జవహర్‌బాబు, కలకడ, పాపిరెడ్డి గారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.**పీలేరు :** పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలోని మార్గదర్శి డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రంలో ఎఎంసి చైర్మన్ పురం రామమూర్తి 0-5 ఏళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అప్పుడే పుట్టిన బిడ్డ మొదలు ఐదేళ్ల వయస్సు పిల్లల భవిష్యత్తు కోరి, పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం పిల్లల తల్లిదండ్రులు చుక్కల మందు వేయించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారిణి డాక్టర్ శ్రీగిరీష, సూపర్వైజర్ కుసుమ, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **సుండుపల్లి :** మండలంలోని సుండుపల్లి గ్రామపంచాయతీలో వెంగమరాజుగారిపల్లె ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్త బండి శ్రీదేవి ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ గుల్ల శివరాణి, సిబ్బంది పాల్గొన్నారు. **వీరబల్లి :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని వైద్యాధికారి మనిషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 66 బూతులు 3218 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశామని 160 మంది పిల్లలకు వేయాల్సి ఉందన్నారు. పిల్లలకు అంగవైకల్యం సంభవించకుండా ప్రభుత్వం ప్రతి ఏటా రెండు విడతలు పోలియో చుక్కలు వేస్తుంది అన్నారు. సోమ, మంగళ, బుధ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి వేస్తారు అన్నారు. **పీలేరు:** పోలియో రహిత భవిష్యత్ సమాజం కోసం అందరం అంకితభావంతో పనిచేసి, ప్రతి శిశువుకీ రెండు పోలియో చుక్కలు వేద్దామని జిల్లా మలేరియా అధికారి (ప్రత్యేక పరిశీలకులు) రామచంద్రారెడ్డి, తలుపుల పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ శ్రీగిరీష, డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. మండలంలో చేపట్టిన పల్స్ పోలియో కార్యక్ర మాన్ని జిల్లా మలేరియా అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఇఒ కొండయ్య, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు .**మదనపల్లె అర్బన్ :**పట్టణంలో చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయ్యింది. 99.2 శాతం నమోదు అయ్యింది. 67 బూత్‌లు, 5 మొబైల్ వాహనాలతో, 268 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ శ్రీధర్ వ్యవహరించారు. 0-5 సంవత్సరాల్లోపు పిల్లలకు తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించారు. బస్తీలు, నిర్మాణ ప్రాంతాలు, ప్రయాణ మార్గాలు వంటి హార్డ్‌టు రీచ్ ప్రాంతాల్లోని పిల్లలను చేరుకోవడానికి 5 మొబైల్ వాహనాలు ఏర్పాటు చేసి, ఒక్క పిల్లవాడు కూడా తప్పిపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. **రామాపురం:** మండలంలోని బండపల్లి పంచాయతీ నందలూరు వాండ్ల పల్లెలోని హైరిస్క్ ప్రాంతాల్లో బొగ్గుల బట్టీల వద్ద చిన్నారులకు వైద్యా ధికారి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండల వ్యాప్తంగా 3976 మంది ఐదేళ్లలోపు చిన్నారులు ఉండగా 3816 మంది చిన్నారులకు 96.1 శాతం పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు.**చిన్నమండెం :**పరిధిలోని కేశవ పురం గ్రామంలో టిడిపి మండలం టిడిపి అధ్యక్షుడు మూగి రెడ్డప్ప పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో డీలర్ రమేష్ రెడ్డి, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రశాంత్,కేశపురం గ్రామం బీసీ సెల్ అధ్యక్షులు నరేష్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.**గాలివీడు :** మండలంలోని 17 గ్రామా లలోని 42 బూతులలో 95శాతం పల్స్ పోలియో పూర్తయినట్లు డాక్టర్ ఆర్.మనోజ్ కుమార్ పేర్కొన్నారు. 2967 మందికి చుక్కలు వేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్య క్రమంలో మాజీ సర్పంచ్ కె.మహమ్మద్ రియాజ్, మండల టిడిపి నాయకులు హేమకుమార్‌రెడ్డి, డాక్టర్ మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా వై.ఎస్.జగన్ జన్మదిన వేడుకలు

మదనపల్లి:పేదలకు అన్నదానం చేస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లి అర్బన్

మాజీ సిఎం వై.ఎస్.జగన్ 53వ జన్మదిన వేడుకలను పట్టణం లోని ఘనంగా నిర్వహించారు.పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డిఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసు పత్రిలో కేక్ కట్ చేసి వైఎస్ జగన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా పేదలకు, ఆస్పత్రిలోని రోగులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, వైసీపీ మదనపల్లె నియోజకవర్గం సమన్వయ కర్త నిస్సార్‌అహ్మద్, మున్సిపల్ చైర్మన్ మనూజారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమ ంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం, వైసిపి నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్, సర్పంచ్ శరత్‌రెడ్డి, సురేంద్ర, రఘునాథరెడ్డి, ఆవుల విశ్వనాథ్ పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** మాజీ సిఎం వై.ఎస్.జగన్ జన్మదిన వేడుకలను వైసిపి మండలాధ్యక్షులు కొమ్మేపల్లి శ్రీనివాసులురెడ్డి, వైస్ ఎంపిపి జయప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మదనపల్లి వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్, మదనపల్లి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు అనూషరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి నరసింహులు, వైస్ ఎంపిపి జయప్రకాష్‌రెడ్డి, ఆర్ఐ రమణారెడ్డి, రాష్ట్ర వైసిపి విద్యార్థి విభాగం జాయింట్ సెక్రటరీ హేమంత్ కుమార్, రెడ్డిశేఖర్‌రెడ్డి, రెడ్డి భాస్కరపాల్గొన్నారు. **వీరబల్లి:** వై.ఎస్.జగన్ జన్మదిన వేడుకలను ఎంపిపిల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేంద్రనాథ్‌రెడ్డి, వైసిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలివీటి వీరనాగిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గాలివీటి విశ్వనాథ్ రెడ్డి నివాసం నందు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం నాగభూషణం, మండల పార్టీ అధ్యక్షులు మణిరాజు, సర్పంచులు నాగిరెడ్డి, గోపీనాథ్‌రెడ్డి, నరసింహులుస్వామి, శివరాంగౌడ్ పాల్గొన్నారు .**రైల్వేకోడూరు :** వై.ఎస్.జగన్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహిం చారు.వైసిపి కార్యాలయంలో రక్తదానం, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు, కడప పార్లమెంటు నియోజకవర్గం పరిసలకులు, కొండూరు అజయ్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజా రెడ్డి పుల్లంపేట ఎంపిఇపి ముద్దా బాబుల్‌రెడ్డి, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్‌రెడ్డి, సీనియర్ నాయకులు దుర్గానాగేంద్ర, వెంకట్ రెడ్డి, ఐదు మండలాల సీనియర్ నాయకులు, సర్పంచులు, జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. **కలకడ:** స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఎదుట వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి మండల అధ్యక్షులు కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేకు కట్ చేసి అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కోన

కలికిరిలో అన్నదానం చేస్తున్న వైసిపి నాయకులు

సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, పీలేరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మస్తాన్ అహ్మద్, వైసిపి సర్పంచ్‌లు సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు మోహన్ రాజానాయుడు, షావత్‌అలీ, ఎం.జిలాని బాషా, ఆర్.వెంకటరమణ, కుమార్‌రెడ్డి, కార్యక ర్తలు పాల్గొన్నారు.కోటగుడిబండ పంచా యతీ యల్లంగుడి బండ గ్రామంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు .**సుండుపల్లె:** మండల కేంద్రమైన సుండుపల్లి ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా మాజీ సిఎం వైజెస్.జగన్ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు రామస్వామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చినట్లు తెలిపారు. కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. చిన్న గొల్లపల్లి సర్పంచ్ జయచంద్రుడు, రెహమాన్‌ఖాన్ జడ్‌పిటిసి ఎస్‌సి, ఎస్‌టి నాయకుడు నాగేంద్రనాయక్, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **కలికిరి:** మాజీ సిఎం వైఎస్.జగన్ పుట్టినరోజు వేడుకలను స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న వైసిపి విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహి ంచారు. పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ సిఎం వై.ఎస్.జగన్ తన తండ్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిలాగే పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్. అగామోహియుద్దీన్, రత్న శేఖర్ రెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షుడు హనీఫ్, మసుమ్ రఫీ, మధురెడ్డి, రాహుల్, సతీష్ రెడ్డి, శివాజీ, జాకీర్ పాల్గొన్నారు. **రాయచోటి అర్బన్:** . వై.ఎస్.జగన్ పుట్టినరోజు సందర్భంగా నాయ కులు, కార్యకర్తలు కేక్ కట్ చేసే సంబ రాలు చేసు కున్నారు. ఈ సందర్భంగా మున్సి పల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్ భాష. మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహ్మాన్, రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మాట్లా డుతూ దేశ చరిత్రలో ఎవరు చేయని విధంగా రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిం చిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నవాజ్‌బాషా, మున్సిపల్ కౌన్సిలర్లు, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్. కొలిమి చాన్‌బాషా, నరసింహారెడ్డి. గౌస్‌ఖాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రాజంపేట:**ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను నిర్వహిం చారు.పాత బస్టాండ్ కూడలిలో కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** పట్టణంలోని జ్యోతి చౌక్‌లో వైసిపి నాయకులు, ,ద్వారకన్న యువసేన సభ్యుల ఆధ్వర్యంలో వైఎస్.జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. కేక్ కట్ చేసిన, పండ్లు, పంపిణీ చేసిన్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డి హరి, చిన్నికృష్ణ, ప్రదీప్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలకడలో కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు

నవాబుపేట గ్రామదేవర డాక్యుమెంటరీ ప్రదర్శన

ప్రజాశక్తి - జమ్మలమడుగు

నవాబుపేట గ్రామదేవర పెద్దమ్మ-చిన్నమ్మ కథనంగా రూపొందిన డాక్యుమెంటరీ హైదరాబాద్‌లోని ఎల్‌వి ప్రసాద్ లేబరేటరీలో ఆదివారం ప్రదర్శించారు. డాక్యుమెంటరీ గురించి క్రియేటివ్ హెడ్ వెన్నపూస శివప్రసాద్‌రెడ్డి, డైరెక్టర్ మురళికృష్ణ తుమ్మ, నవాబ్‌పేట గ్రామ సంప్రదాయాలు, విశ్వాసాలను ఆవిష్కరించే ఈ డాక్యుమెంటరీని చాలా అద్భుతంగా తీశామ న్నారు. లిరిక్స్, గ్రాఫిక్స్ చాలా బాగా చేశామన్నారు. మ్యూజిక్ ఆకట్టు కుం టుం దన్నారు. గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే ఈ ప్రయత్నం ప్రేక్షకులను అలరిస్తుందన్నారు. డాక్యుమెంటరీ త్వరలోనే జమ్మలమడుగులో విడుదల చేస్తామని తెలిపారు.

ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఏంజెల్ సోమశేఖర్‌రెడ్డి సూచించారు. రాష్ట్ర ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆదివారం కమిటీ సమావేశం నిర్వహించారు. సమా వేశంలో రాష్ట్రంలోని పలు ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమ స్యలు, నియామకాలు, పదోన్నతులపై చర్చించారు. తాత్కాలిక ప్రాతిపదికన గత 15 ఏళ్ల నుంచి పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చించారు. కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్‌లకు ఇదివరకే అమలు చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 114ను అమలు చేస్తూ తక్షణమే వారి సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలన్నారు. సమావేశంలో ఉపా ధ్యక్షులు గరుడాచలం, జనరల్ సెక్రెటరీ సాయికుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు నాగేంద్రరెడ్డి, వెంకటసుబ్బయ్య, దివాకర్ పాల్గొన్నారు

నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి - చాపాడు :ఎన్నికల్లో కూటమి నాయకులు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వీరణాల శివ కుమార్, ముడియం చిన్న డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి రూ.3వేలు ఇస్తా మని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇంత వరకు అమలు చేయలేదని ఆది వారం వారు మైదుకూరులో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర దాటినా ఇంత వరకు హామీల అమలు చేయలేదన్నారు. చదు వుకున్న యువత ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో రూ.వేలు చెల్లిస్తున్నారని, ఇది తల్లిదండ్రులకు భారమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్‌సిక్స్ హామీల్లో అన్ని అమలు చేశామని చెబుతున్నా, నిరుద్యోగభృతి సంగతి ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీ అమలు చేయాలని, లేకుంటే నిరుద్యోగుల పక్షాన భవిష్యత్‌లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదిల్, పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - దువ్వూరు :ప్రయాణికులు, ప్రజల సౌకర్యార్థం దువ్వూరులో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి ఆదివారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ భూమి పూజ చేశారు. చాలా ఏళ్ల నుంచి ప్రయాణికులు ఎదురుచూస్తున్న బస్ షెల్టర్‌ను గతంలో ఏర్పాటు చేసి ఎంతో మేలు చేశారు. ఇందులో భాగంగా పబ్లిక్ టాయి లెట్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణంతో ప్రయా ణికులు, ముఖ్యంగా మహిళలకు చాలా ఇబ్బందులు తొలగనున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం ఎమ్మెల్యే చింతకుంట పంచాయతీ అరుం ధతి నగర్‌లో శ్మశాన వాటికకు భూమిపూజ చేశారు. మండల టిడిపి అధ్యక్షులు బొరెడ్డి రమణారెడ్డి, మండల ఇన్‌ఛార్జి పాపినేని రాంబాబు, అందే శ్రీనివాసులు,శెట్టి నాగరాజు పాల్గొన్నారు.

క్రీడారులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ పెంచలయ్య

వాలీబాల్ రన్నర్ 'శ్రీసాయి' విద్యార్థులు

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

ఈ నెల18,19వ తేదీలలో ప్రొద్దుటూరులోని డాక్టర్ వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన అంతర్ కళాశాలల వాలీబాల్ టోర్నమెంట్‌లో రైల్వేకోడూరులోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల వాలీబాల్ జట్టు ప్రతిభను చాటి రన్నర్స్‌గా నిలిచిందని ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ పోటీలో ఆర్‌సిపిఇ ప్రొద్దుటూరు జట్టుతో తలపడిన శ్రీ సాయి డిగ్రీ కళాశాల జట్టు పోటాపోటీగా ఆడి రన్నర్స్‌గా నిలబడ్డారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను ప్రిన్సిపల్, డైరెక్టర్లు పి.శ్రీనివాసులు, కె. చెంగల్రాజు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పుల్లారావ్ అభినందించారు.

యాచకులకు శాలువాలు పంపిణీ

ప్రజాశక్తి-రాజంపేట

శాలువాలు పంపిణీ చేస్తున్న వెంకటరమణ

నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి జడ్‌పి హైస్కూల్, బాలికల జూనియర్ కళాశాల ప్రధానోపా ధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ తన పుట్టినరోజు సందర్భంగా యాచకులకు ఆదివారం శాలువాలు పంపిణీ చేశారు. రాజంపేట పట్టణం మన్నూరుకు చెందిన గంగనపల్లి వెంకటరమణ స్థానిక ఆర్‌టిసి బస్టాండు, రైల్వేస్టేషన్, సబ్‌కలెక్టర్ కార్యాలయం, బలిజపల్లె గంగమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలలో గల యాచకులకు శాలువాలు పంపిణీ చేశారు. తెలుగు ఉపాధ్యాయులు, తెలుగుభాషా సంరక్షణ సమితి జిల్లా సహా య కార్యదర్శి, కవి, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, టిటిడి ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్యులైన వెంకటరమణ ప్రతి ఏటా తన పుట్టినరోజును సందర్భంగా ఆనవాయితీగా యాచకులకు శాలువాలను పంపిణీ చేస్తున్నారు.

వారం రోజులు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మండలంలో విద్యుత్ 33 కెవి లైన్ నిర్మాణ పనులను చేపడుతున్నందున సోమవారం నుంచి వారం రోజులపాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నాదని విద్యుత్ శాఖ ఎఇ నాగరాజు తెలిపారు. నిమ్మనపల్లి ఫీడర్‌లో ఉన్న రెడ్డివారిపల్లి విద్యుత్తు ఉపకేంద్రం నుంచి నిమ్మనపల్లి విద్యుత్ ఉపకేంద్రం వరకు పాత విద్యుత్ లైన్ల స్థానంలో కొత్తగా 33కెవి విద్యుత్ లైన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిమ్మనపల్లి, వెంగంవారిపల్లి విద్యుత్ ఉప కేంద్రాలకు వాల్మీకిపురం ఫీడర్ నుంచి విద్యుత్తు సరఫరాను తీసుకుంటున్నట్లు తెలిపారు. వారం రోజులపాటు నిమ్మనపల్లె, వెంగంవారిపల్లె విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని వ్యవసాయ బోర్లకు త్రీఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. రైతులు ఈ మార్పును గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

నేడు చేనేత కార్మిక సంఘం జిల్లా మహాసభ

జమ్మలమడుగు : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా మహాసభ జమ్మలమడుగులో సోమవారం నిర్వహిస్తున్నామని ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరణాల శివనారాయణ తెలిపారు. స్థానిక ముద్దనూరు రోడ్డు ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నుంచి తాడిపత్రి రోడ్డు నాగులకట్ట శివ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ ఉంటుందన్నారు. ఆమేరకు ఆదివారం ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సంఘం నాయకులు సంజీవ రాయుడు, లక్ష్మీనారా యణ, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఖేలో ఇండియా అస్మిత లీగ్ పోటీలు విజయవంతం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

జిల్లాస్థాయి ఖేలో ఇండియా అస్మిత లీగ్ పోటీలు విజయవంతం అయ్యాయి. ఆదివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అండర్-14,16 బాలికలకు పోటీలు నిర్వహించారు. జిల్లా నలు మూలల నుండి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు పతకాలు అందించారు. ముఖ్యఅతిథిగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మార్తల సుధాకర్‌రెడ్డి, జిల్లా సంఘం అధ్యక్షులు బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి మాట్లాడారు. ఈ క్రీడలకు గుంటూరు జిల్లాకు చెందిన కే రాజా లెవెల్ 1 కోచ్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్‌గా వ్యవహరించారు. నిర్వహ ణలో వ్యాయామ సంచాలకులు నాగూర్ బాషా, రమణయ్య, షేక్ బాబు, సుబ్బ య్య, లక్ష్మీ, రాఘవ, సతీష్‌రెడ్డి, సంజీవ్, బాషా, ఖాదర్, రెడ్డి, సీనియర్ క్రీడా కారుడు రఫీ సహకరించారు. వీరందరికీ అధ్యక్షులు బసిరెడ్డి వీర కళ్యాణ్‌రెడ్డి, కార్యదర్శి అమర్ బాషా ధన్యవాదాలు తెలిపారు.

క్రైం కార్నర్

అన్నను హతమార్చిన తమ్ముడు

ప్రజాశక్తి-గుర్రంకొండ

అన్నదమ్ముల గొడవ హత్యకు దారితీసిన సంఘటన మండలంలోని కంద్రిగ గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. సిఐ రాఘవరెడ్డి వివరాల మేరకు..కంద్రిగలో నివాసమున్న నసీబ్‌కు సాధిక్(23), రఫిక్ ఇద్దరు కొడుకులు. తల్లి మరణించిందని, తండ్రి వదిలేసి వెళ్లిపోయాడని చెప్పారు. అన్నదమ్ములు ఇద్దరూ ప్రతి రోజూ తరచుగా గొడవ పడేవారని చెప్పారు. శనివారం రాత్రి సాదిక్ మద్యం సేవించి తన తమ్ముడు రఫిక్‌తో గొడవ పడి చంపేస్తానని కత్తితో బెదరించడంతో అదే కత్తితో తమ్ముడు తన సోదరుడు సాదిక్‌ను పొడిచి హత్య చేశాడని చెప్పారు. సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించినట్లు చెప్పారు. అన్నను హతమార్చిన రఫీక్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

విద్యుత్ ప్రమాదంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం నిమ్మనపల్లి మండలంలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పుంగనూరు మండలం చంద్రమాకులపల్లె పంచాయతీ ఎల్లారుబయలుకు చెందిన గువ్వల జయరాంరెడ్డి కుమారుడు గువ్వల శ్రీనివాసులు రెడ్డి (31), మండలంలోని ముష్టూరు గ్రామం దిగువపల్లెకు చెందిన జి.చంద్రకళను ఐదేళ్ల క్రితం వివాహం చేసుకున్నట్లు తెలిపారు. అప్పటినుంచి ఇల్లరికం వచ్చి దిగవపల్లిలోనే భార్యతో కలిసి కాపురం ఉంటున్నారన్నారు. వీరికి కుమార్తె మేఘన, కుమారుడు మోక్షజ్ఞ ఉన్నారన్నారు. ఇతను స్థానికంగా భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారన్నారు. ఆదివారం మధ్యాహ్నం దిగుపల్లిలో కొబ్బరిచెట్టు ఎక్కి కొబ్బరి కాయలు కోస్తుండగా కొబ్బరి పట్ట పక్కనే ఉన్న విద్యుత్ లైన్ పై తగలడంతో ఒక్కసారిగా విద్యుత్తు సరఫరా కావడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. సమాచారం అందుకున్న విద్యుత్ అధికారులు ఎడిఎసురేంద్రనాయక్, డిఇఇ గంగాధరం, ఎఇ నాగరాజ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద సంఘటనపై విచారించినట్లు తెలిపారు. విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి విద్యుత్‌శాఖ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకుంటామన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న కూటమి నాయకులు ప్రభుత్వం తరపున మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించారు. స్థానిక పోలీసులు విద్యుత్ ప్రమాదానికి గల కారణాలను విచారించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతిని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.